జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 9 జూన్ 2026 పేజీలు : 14







2 లో..

ప్రజావాణి కి విశేష స్పందన

## డివిజన్ స్థాయి ప్రజావాణి సమస్యలు
# పరిష్కరించే వేదిక కావాలి

డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి
డివిజన్ స్థాయి అధికారులందరు
తప్పనిసరిగా హాజరుకావాలి
సమస్యల పరిష్కారంలో అధికారులు
బాధ్యతగా వ్యవహరించాలి
ప్రజావాణిని నిర్లక్ష్యం
చేస్తే చర్యలు తప్పవు
జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ హెచ్చరిక




2 లో..



2

## జిల్లాలో రబీ ధాన్యం సేకరణ విజయవంతంగా పూర్తి

నల్లగొండ జిల్లాలో రబీ సీజన్లో దాన్యం సేకరణ విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 7,49,087మెట్రిక్ టన్నుల దాన్యాన్ని 96,769మంది రైతుల నుండి కొనుగోలు చేసి 1,578కోట్ల రూపాయలు చెల్లించామన్నారు.

## రైస్ మిల్‌ను సందర్శించిన
# అడిషనల్ కలెక్టర్



**భూదాన్ పోచంపల్లి, జూన్ 8 (ప్రజాజ్యోతి):** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఉన్న కన్యక పరమేశ్వరి రైస్ మిల్‌ను సోమవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లులో ధాన్యం కొనుగోలు విధానం, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియతో పాటు ప్రభుత్వ నిబంధనల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లు నిర్వహణ, ధాన్యం నిల్వల పరిస్థితి, మిల్లింగ్ పనితీరుపై ...మిగతా 2లో



7

## నేటి ప్రజావాణికి దరఖాస్తులు 77

:ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు

## నక్ష సర్వే జూలై చివరి నాటికి
# పూర్తి చేస్తాం

ఇప్పటికి 37 శాతం పూర్తి చేశాం
వీడియో కాన్ఫరెన్స్ లో సి ఎస్ తో
జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వెల్లడి



5 లో..

# ప్రజావాణి కి విశేష స్పందన

## ఆర్డీఓ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో

## రైతులకు సామాన్య ప్రజలకు మేలు

**భువనగిరి,జూన్8 (ప్రజాజ్యోతి)**

వివిధ,సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ కృష్ణ రెడ్డి అన్నారు.సోమవారం రోజు ఆర్డీఓ కార్యాల యంలోని సమావేశ మందిరంలో,జరిగిన ప్రజా వాణి కార్య క్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఆర్డీఓ స్వీకరించారు ఈ సందర్బంగా,వారుమాట్లాడుతూ,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటిక ప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు.అలాగే ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల,పట్ల ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డి ఏ ఓ పి రాధ మరియు ఇతర అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రభీ ధాన్యం సేకరణ విజయవంతంగా పూర్తి

## జూన్ 26 నుండి ఎస్ ఐ ఆర్ ప్రారంభం

## - అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**మిర్యాలగూడ,జూన్ 08,( ప్రజాజ్యోతి ):**

నల్లగొండ జిల్లాలో రబీ సీజన్లో దాన్యం సేకరణ విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 7,49,087మెట్రిక్ టన్నుల దాన్యాన్ని 96,769మంది రైతుల నుండి కొనుగోలు చేసి 1,578కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. ఒక్క నల్లగొండనియోజకవర్గంలో 2.18లక్షల టన్నులు కొనుగోలు చేసినట్టు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వేరే జిల్లా వ్యాప్తంగామిర్యాలగూడ కు రావడంతో తోలుత దిగుమతిలో ఇబ్బందులు వచ్చినా,తర్వాత అనుకూలంగా మారిందన్నారు. ఓటర్ జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)కార్యక్రమానికి ముందస్తుగా మ్యాపింగ్ కార్యక్రమం జిల్లాలో 84 శాతం పూర్తయ్యిందని, ఎస్ఐఆర్ జూన్26నుండి ప్రారంభమవుతుందన్నారు.ప్రజలుఎన్యూమరేటర్లకు సహకరించాలని పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. ఎన్యూమరటర్లు ప్రతి ఇంటికి వచ్చి ఓటర్ నమోదు పత్రాలు ఇస్తారని తెలిపారు. ఓటర్ జాబితా సవరణ, నమోదు సంవత్సరంలో 4 సార్లు జరిగే ప్రక్రియ అని ఈ సారి 2002 సంవత్సరం ఓటర్ జాబితాలో పేరు మ్యాపింగ్ చేయడం కొత్త ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. జాబితాలో లేని వారిని వారి తల్లి ఓటర్ ఐడి కార్డు గాని జాబితాలో సీరియల్ నెంబర్ చూపించి పేరు నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఆయన వెంట ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి, తహసీల్దార్ పి. శ్రీనివాస్ ఉన్నారు.

## రైస్ మిల్‌ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించిన ఆయన, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా వ్యవహరించాలని మిల్లు యాజమాన్యానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రమణి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డీటీ బాలమణి, శివరెడ్డిగూడెం సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, నాయకులు వారాల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ స్థాయి ప్రజావాణి సమస్యలు పరిష్కరించే వేదిక కావాలి

## డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి డివిజన్ స్థాయి అధికారులందరు తప్పనిసరిగా హాజరుకావాలి

## సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

## ప్రజావాణిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ హెచ్చరిక

**నల్గొండ జూన్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వినూత్నంగా ఆలోచించారు. సాధారణంగా ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల



సమస్యలు విని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు. అయితే క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యల సత్వర పరిష్కారం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 30 న, జి ఓ 3 ద్వారా డివిజన్ స్థాయిలో కూడా జిల్లా స్థాయిలో మాదిరిగానే తప్పనిసరిగా ప్రజావాణిని నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు నల్గొండ జిల్లాలోని నల్గొండ, దేవరకొండ, మిర్యాలగూడ, చండూరు డివిజన్లలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. అయితే చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి కూడా పిర్యాదుదారులు చందం పేట,నెరేడుగొమ్ము లాంటి సుదూర ప్రాంతాలనుండి వ్యయ ప్రయాసాలకోర్చి నల్గొండకు రావడం గమనించిన జిల్లా కలెక్టర్ తానే డివిజన్ స్థాయికి వెళ్లి ప్రజల సమస్యలు విని పరిష్కరించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరై ప్రజలవద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ స్థాయికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించి ఫిర్యాదులు, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు, అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణికి హాజరైన డివిజన్ స్థాయి అధికారుల అటెండెన్స్ పరిశీలించారు. ప్రజావాణికి హాజరు కాని సహాయ ఎక్సయిజ్ అధికారి, మత్స్య శాఖ, అటవీ శాఖ, అల్పసంఖ్యాఖ ,పౌర సరఫరాల అధికారి,మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్,వ్యవసాయ సహాయ సంచాలకులకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి



సోమవారం తప్పనిసరిగా డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలని, ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్న చిన్న సమస్యలకు కూడా ప్రజలు సుదూర ప్రాంతాలనుండి నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తున్నారని, అలాకాకుండా, ఏ సమస్య అయినా మండల, డివిజన్ స్థాయిలోనే పరిష్కారం కావాలని, ఆ విధంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. తమ స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు ప్రభుత్వ స్థాయిలో ఉంటే ఫిర్యాదుదాలకు తెలియజేయాలని, అలాగే సమస్య పరిష్కారమైతే ఆ విషయాన్ని కూడా ఫిర్యాదుదారుకు తెలియజేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారం కావాలని, ఒకసారి వచ్చిన ఫిర్యాదు దారు మళ్ళీ రాకూడదని," ప్రజావాణి డివిజన్ స్థాయిలో సమస్యలను పరిష్కరించే వేదికలు కావాలని" అన్నారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని, అందువల్ల ప్రతి సోమవారం ఉదయం10.15 గంటలకే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని, ఏ వారం ఫిర్యాదులు అదే వారం పరిష్కరించాలని ఆదేశించారు. దేవరకొండ, కొండమల్లేపల్లి పట్టణాలలోని అన్ని చెరువుల ఎఫ్ టి ఎల్ నిర్ధారించాలని, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులను, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారిని, సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలం విషయం పరిష్కరించాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. సోమవారం దేవరకొండ ఆర్ డి ఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి భూముల సమస్యలు,పిల్లలు తల్లిదండ్రులను పోషించని కేసులు, వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ,ఉపాధి, తదితర అంశాలకు సంబంధించిన సమస్యలు వచ్చాయి. దేవరకొండ ఆర్ డి ఓ పి. పద్మప్రియ, డిఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్, డివిజన్ స్థాయి అధికారులు, ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.



# బుజిలాపురంలో దొంగతనం

- ఐదున్నర తులాల బంగారం
- 33 తులాల వెండి
- రూ.5 వేల నగదు అపహరణ



**మోత్కూరు, జూన్ 8 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో సోమవారం దొంగలు పట్టపగలే చోరీకి పాల్పడ్డారు. దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి ఐదున్నర తులాల బంగారం, 33 తులాల వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించారు.
బాధితులు మలిపెద్ది వెంకటరెడ్డి, భార్య పద్మ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 11 గంటల సమయంలో మలిపెద్ది వెంకట్ రెడ్డి వ్యవసాయ అవసరాల కోసం ఎరువులు తెచ్చేందుకు మోత్కూరుకు వెళ్లారు. గత మూడు రోజుల క్రితం ఆయన భార్య కూడా వేరే గ్రామానికి వెళ్లడంతో ఇంటికి తాళం వేసి వెళ్లారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో తిరిగి ఇంటికి చేరుకోగా ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలు పగులగొట్టి ఉండటం గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు కుటుంబ సభ్యులను పిలిపించారు. అనంతరం ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా తెరిచి ఉండటంతో అందులో భద్రపరిచిన నాలుగు తులాల బంగారు చంద్రహారం, అర తులం బంగారు బ్రాస్లెట్, అర తులం బంగారు ఉంగరాలు రెండు, అర తులం బంగారు కమ్మలు, మూడు తులాల వెండి గొలుసు, 30 తులాల వెండి పట్టాలు రెండు జతలు, రూ.5 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సీఐ సి. వెంకటేశ్వర్లు, ఎస్సై కే. సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీం, ఎస్సై శివకుమార్ బృందం సంఘటన స్థలాన్ని సందర్శించి ఆధారాలను సేకరించారు. డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జాగిలంతో ఇంటి పరిసరాలు పరిశీలించారు. గ్రామంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరించి పరిశీలించారు. బాధితుడు వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బడిబాటతో ఇంటింటికీ విద్యా చైతన్యం:ఎంఈవో ఆర్. నాగేశ్వర్ రావు



**మల్లేపల్లి, జూన్ 08,(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండలం చిన్న అడిసర్లపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించుకోవడంతో పాటు ఆర్థికంగా డబ్బులను ఆదా చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు, బత్తుల యాదయ్య, గోరేటి నాగార్జున, గీతాంజలి, ఆర్. శ్రీను నాయక్, రవికుమార్, సంతోష, తులసి, గ్రామ కార్యదర్శి గుండాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సమితి సభ్యుడికి ఆర్థిక సాయం



**ఆలేరు, జూన్ 8 ప్రజా జ్యోతి**

ప్రమాదవశాత్తు గాయపడిన అయ్యప్ప సేవా సమితి సభ్యుడికి తోటి సభ్యులు మానవత్వంతో అండగా నిలిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి సభ్యుడు దేవరకొండ సత్యనారాయణ తన వృత్తిపరమైన పనిలో భాగంగా ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన కుడి చేతికి తీవ్ర గాయమైంది. ?విషయం తెలుసుకున్న సమితి సభ్యులు స్పందించి, బాధితుడికి తోచిన సహకారాన్ని సేకరించారు. సోమవారం సత్యనారాయణ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన రూ. 23,500 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ?ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు వంగాల చంద్రమౌళి గౌడ్, సభ్యులు అనంతుల శోభన్ రెడ్డి, బచ్చ శ్రీశైలం, మానేగల్ల విక్రమ్, మల్గ వెంకటేష్, చందోజు శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ గా ధరావత్ శ్రీనాథ్ బాధ్యతల స్వీకరణ

**మోత్కూరు, జూన్ 8 (ప్రజా జ్యోతి):**



మోత్కూర్ ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ గా ధరావత్ శ్రీనాథ్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏడి మోతిలాల్ నాయక్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి బదిలీపై వెళ్లారు. మేడ్చల్ జిల్లా ఉప్పల్ పశు వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ శ్రీనాథ్ మోత్కూర్ కు బదిలీపై వచ్చారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆలేరు జూన్ 8 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 -2006 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆహ్లాదకంగా గడిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సంక్షిప్త భోజనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సన్మానించి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, వీరారెడ్డి ,వెంకటేశ్వర్లు ,కొండల్రెడ్డి, స్వర్ణకుమారి, పద్మావతి, మధురవాణి, విద్యార్థులు వీరస్వామి, ఇమ్రాన్ ఖాన్ , ఉదయ్ ,సిద్ధులు, శ్రీకాంత్ ,సంతోష్, సంపత్ ,పరశురాములు, మల్లేష్ ,సారయ్య ,మల్లేష్ ,నాగరాజు ,నరేష్ ,స్వప్న ,భవాని ,జ్యోతి, అనిత ,కవిత తదితరులు పాల్గొన్నారు.



## పంచాయితీ కార్యదర్శికి ఘన వీడ్కోలు

**మల్లేపల్లి, జూన్ 08,(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండలంలోని కేశ్యతండా గ్రామపంచాయతీలో సర్పంచ్ రామావత్ రాజునాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి గుండాల వెంకటయ్యకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. గత మూడు సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి ఆయన అందించిన సేవలను గ్రామస్థులు కొనియాడుతూ సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ కేశ్యతండా గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ భీమ్లా నాయక్, వార్డు సభ్యులు వినోద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాలు నాయక్, దేవు నాయక్, బిచ్య నాయక్, బాన్య నాయక్, చందర్, సేవ, బిక్కు, రాము, ఫకీరా, భీమా, రమేష్ పాల్గొన్నారు.



## ఇండ్లపై సోలార్ విద్యుత్ ఏర్పాటుకు సహకరించాలి



**ఆలేరు జూన్ 8 ప్రజా జ్యోతి**

విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తున్న వాళ్ళు ఇండ్లపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ పొందాలని మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కంది గడ్డ తండా, శర్బనాపురం, గొలనుకొండ, కొల్లూరు గ్రామాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామసభలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ గణ ద్రవ వ్యర్థాల నిర్వహణ 2026 నిబంధనలపై అవగాహన కల్పించరూ. గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం వీధి దీపాల నిర్వహణ మురికి కాలువలు కూడికతీత ఆయిల్ బాల్స్ తయారీ, మరియు శిథిలావస్థలో ఉన్న ఇండ్ల గుర్తింపు పై మాట్లాడారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది - ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

**నాగార్జునసాగర్,జూన్ 08 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లను పెంచి,వారికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల బడిబాట పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే నివాసంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శేషు అధ్యక్షతన స్థానిక శాసనసభ్యులు జయవీర్ రెడ్డి చేతుల మీదుగా పోస్టర్ ను ప్రారంభించారు,ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు మెరుగైన వసతులు అందుబా టులో ఉన్నాయి,ఈ బడిబాట కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు,
అలాగే తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలి,ప్రతి చిన్నారిని గుర్తించి బడిలో చేర్పించా ల్సిన బాధ్యత మన అందరిపై ఉంద న్నారు,ప్రభుత్వ పాఠశాలల బలోపేతా నికి ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు,
తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శేషు రాజబాబు,ఉపాధ్యాయ బృందం విమల,అంజయ్య,నరేష్,బద్రీనాథ్, అజయ్,రాణి,వరలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి




**మోత్కూరు, జూన్ 8 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో దివ్యాంగులు, వితంతువులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేపీ మోత్కూరు మండల శాఖ అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మోత్కూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంతో పాటు, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా దివ్యాంగుల పింఛన్‌ను రూ. 6,000లకు పెంచి వెంటనే అందించాలని కోరారు. అదేవిధంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, జిల్లాలో దివ్యాంగుల మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ కోరారు. సమావేశంలో బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు, పనక బండ ఉప సర్పంచి రాధారపు మల్లేశం, గుంటి సతీష్, నాయకులు సింగిరెడ్డి పురుషోత్తం రెడ్డి , భూత్ అధ్యక్షులు నాయిని ఉపేందర్ గణేష్ పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతుల అవస్థలు.. ప్రభుత్వం సమాధానం చెప్పాలి



**ఆలేరు, జూన్ 8 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో నెలకొన్న ఇబ్బందులను పరిశీలించిన నాయకులు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి జూన్ 25వ తేదీలోపు సీడ్ ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని, అయితే జూన్ 8వ తేదీ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాక రైతులు ఇంకా కల్లాల్లోనే నిరీక్షిస్తున్నారని విమర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ధాన్యం తూకం వేయడంలో కూడా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బస్తాలకు కటింగ్‌లు విధించడం, మ్యాచ్యూరిటీ, తాలు పట్టిన తర్వాతే తూకం వేయడం వంటి చర్యల వల్ల రైతులకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. కిలోల చొప్పున తగ్గించిన ధాన్యం ఎక్కడికి వెళ్తోందో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జీవితోకపల్లి వెంకటేష్, బొట్ల మహేష్, బొట్ల పాండు, గంధరుల కృష్ణ, మల్ల వెంకటేష్, కొట్టారి మైసయ్య, దార్పల్లి బాలకృష్ణ, కొండకుడుగు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నీరు నిలువ ఉండకుండా చూడాలి

**ఆలేరు జూన్ 8 ప్రజా జ్యోతి**

వర్షాకాలం ఉన్నందున ఇండ్లలో వీధులలో రోడ్డు వెంబడి నీరు నిలువ ఉండకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ పట్టణవాసులను కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యచరణ ప్రణాళిక భాగం ఏడో వార్డు ఎనిమిదో వార్డు తొమ్మిదో వార్డులలో సభలు నిర్వహించగా ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ ఇంకుడు గుంతలు నిర్మాణం విషయంపై మాట్లాడారు. మురికి కాలువలు శుభ్రం చేయాలి అని సిబ్బందిని కోరారు. మంచినీటి సరఫరా మరియు నిర్వహణ వీధి దీపాలు రోడ్ల నిర్వహణ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మొక్కలు విచ్చలవిడిగా పెంచి వాటిని సంరక్షించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ఆంజనేయులు, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ సంపత్, మేనేజర్ జగన్మోహన్, మున్సిపల్ సిబ్బంది సుకన్య వెంకటేష్ సంధ్య పాల్గొన్నారు




# మృగశిర కార్తె.. పోచంపల్లిలో చేపల మార్కెట్ కళకళ

**భూదాన్ పోచంపల్లి, జూన్ 8 (ప్రజాజ్యోతి):**

మృగశిర కార్తె పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో చేపల విక్రయాలు జోరందుకున్నాయి. మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే విశ్వాసంతో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. దీంతో పట్టణంలోని చేపల మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. ఉదయం నుంచే చేపల దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరగా, వ్యాపారులు వివిధ రకాల చేపలను విక్రయానికి ఉంచారు. స్థానికంగా లభించే చేపలతో పాటు



ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన చేపలకు కూడా మంచి డిమాండ్ కనిపించింది. గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో చేపల లభ్యత పెరగడంతో మార్కెట్లో కొనుగోళ్లు ఉత్సాహంగా సాగాయి. ప్రతి ఏడాది మృగశిర కార్తె సందర్భంగా చేపల విక్రయాలు పెరగడం ఆనవాయితీగా వస్తుండగా, ఈ ఏడాది కూడా అదే తరహాలో మార్కెట్ కళకళలాడింది. కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు చేపలను కొనుగోలు చేస్తూ ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసుకునేందుకు ఆసక్తి చూపారు. దీంతో పట్టణంలో మృగశిర కార్తె సందడి స్పష్టంగా కనిపించింది.

# కాంగ్రెస్‌కు కొత్త సారథి.. మండల అధ్యక్షుడిగా వెంకటేష్ యాదవ్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 8 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ పోచంపల్లి మండల అధ్యక్షుడిగా ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు. తనకు మండల అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు



మర్రి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మండల నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మలిపెద్ది అంబరేష్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వెంకటేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పెరిగిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

### ఈనెల 10న యాదాద్రి కలెక్టరేట్ ముందు సిపిఐ ధర్నా

### సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 08, (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల సిపిఐ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ తో పాటు పెట్రోల్ డీజిల్ పెంచడం సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు లాభార్జన చేసి పెడుతున్నారని ధ్వజమెత్తారు. సామాన్యులపై పన్నుల భారం వేస్తూ తనను పెంచుతూ అన్యాయం చేస్తున్నారు. నిరుద్యోగం, పేదరికం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఈనెల 10న కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సమ్మె చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, నాయకులు సురభి నరసింహ, మంచాల జంగయ్య, పల్లె మల్లారెడ్డి, మంచాల సైదులు, ముత్యాల అంజయ్య, దుబ్బాక సంజీవ, పందుల యాదగిరి ,కొప్పు సుధాకర్, బైకని రాజు, ఈద మల్లయ్య ,భీమనపల్లి గాలయ్య, జనగాం అంజయ్య, కె లచ్చు, నాను తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి కాంగ్రెస్ పట్టణ పగ్గాలు లవకుమార్ చేతికి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 8 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ పోచంపల్లి పట్టణ అధ్యక్షుడిగా భారత లవకుమార్ మరోసారి నియమితులయ్యారు. సోమవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# డివిజన్ స్థాయి ప్రజావాణికి ఆస్థాయి అధికారులే రావాలి

### గైర్హాజరైతే చర్యలు తప్పవు

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ,జూన్ 08,( ప్రజాజ్యోతి ):**



డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ఆయా శాఖల డివిజన్ స్థాయి అధికారులే హాజరు కావాలని, లేకుంటే శాఖపరంగా చర్యలు తీసుకుంటామని నల్లగొండ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రతి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో గ్రామీణ ప్రజల



సౌకర్యార్థం ప్రజవాణినిర్వహిస్తున్నామని అన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కింది స్థాయి ఉద్యోగులను ప్రజావాణికి పంపకుండా అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరై ప్రజల అర్జీలు స్వీకరించి సత్వరంపరిష్కరించాలని కోరారు. డివిజన్ స్థాయి ప్రజవాణిలో ప్రజలు తమ సమస్యలనుప్రజావాణిలో పరిష్కరించుకోవాలని ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి కోరారు. ప్రజావాణిలో సుమారు 12 ఫిర్యాదులు రాగా సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ పిఓ వేణు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.జగదీశ్వర్ రెడ్డి, ఎంఎఓ ఎం.ఋష్యేంద్రమణి, ఉద్యానవన శాఖ డివిజన్ అధికారి నసీమా మెహ్రిన్, మిర్యాలగూడ మండల పరిషత్ సూపరింటెండెంట్ పి. కరుణాకర్, నీటిపారుదల శాఖ ఆర్ అండ్ బి,నీటిపారుదల, ఆర్ డబ్ల్యూఎస్, హౌజింగ్ డిఇఇలు శ్రీనివాస్, ఎండి.అహ్మదుల్లా, వి.సతీష్, శంకర్, డివిజనల్ పంచాయతీ ఎస్ఎ గులాం అలీ, విద్యుత్ ఎఇ నవీన్, ఐసీడిఎస్ సూపర్ వైజర్ నాగమణి, ఏక్సైజు ఎస్ఐ షేక్ పర్వీన్ లు పాల్గొన్నారు.


# నక్ష సర్వే జూలై చివరి నాటికి పూర్తి చేస్తాం

### ఇప్పటికి 37 శాతం పూర్తి చేశాం

### వీడియో కాన్ఫరెన్స్ లో సి ఎస్ తో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వెల్లడి

**మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజాజ్యోతి ):**

పైలెట్ పద్ధతిలో ఎంపిక చేసిన మున్సిపల్ పట్టణ ప్రాంతాలలోని స్థలాలు, భూములు, మౌలిక సదుపాయాల ఖచ్చిత సమాచారనికై ఉద్దేశించి మిర్యాలగూడ మున్సిపాలిటీలో చేపట్టిన 'నక్ష సర్వే' కార్యక్రమాన్ని జూలై చివరి నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిరామకృష్ణారావు నక్ష సర్వే కు పైలెట్ పథకం కింద ఎంపికైన మున్సిపాలిటీలలో సర్వే పురోగతి పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమం కింద నల్గొండ





జిల్లాలో మిర్యాలగూడ మున్సిపాలిటీ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయ్యింది.ఇందులో భాగంగా ఇండ్లు, ఖాళీ స్థలాలు, భవనాలకు సంబంధించినిర్వహిస్తున్న సర్వే సందర్భంగా 32 వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని ,356 బ్లాకులు, 43 వ్యవసాయ బ్లాకులు ,313 భవనాల బ్లాకులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.మొత్తం 25 వేల ఆస్తులను గుర్తించగా, ఇప్పటివరకు 9375 ఆస్తులకు సంబంధించిన సర్వేను 37 శాతంమేర పూర్తి చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సర్వేలో భాగంగా 6 వార్డుల సర్వే పూర్తి చేయడం జరిగిందని, మరో 6 వార్డుల సర్వే పురోగతిలో ఉందని చెప్పారు. సర్వేకై 5 బృందాలు ఏర్పాటు చేశామని,అలాగే 5 లైసెన్స్ సర్వేయర్ల బృందాలను నియమించామని, ఇండ్లు, బహిరంగ స్థలాలు, వ్యవసాయ భూములకుసంబంధించిన మ్యాపింగ్ ఇందులో నిర్వహించేందుకుమొత్తం 14 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జూలై చివరి నాటికి నక్ష సర్వేను మిర్యాలగూడ మున్సిపాలిటీలో పూర్తి చేస్తామని ఆయన వివరించారు.అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నక్ష సర్వేను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

# హెల్త్ కార్డ్స్ కొత్తవి రావు.. పాతవి చెల్లవు...!

## అయోమయంలో పెన్షనర్లు

## జీతాలు, పెన్షన్ ల నుండి ముందే 1.5 శాతం కటింగ్

## - టాప్రా జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్

**మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజాజ్యోతి ):**

జూన్ 2 నుండే హెల్త్ కార్డ్స్ పై వైద్యం చేస్తున్నామని నమ్మబలికి ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు బలవంతంగా ఉద్యోగుల, ఉపాధ్యాయుల వేతనాలనుండి, పెన్షనర్ల పెన్షన్ నుండి 1.5 శాతం డబ్బులు కట్ చేశారని టాప్రా జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్ చంద్ర తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇ ఎస్ ఐ వైద్యం 2 జూన్ నుండే అమలు చేయమ న్నందున మే నెల వేతనాలపై, పెన్షన్లపై కట్ చేసినామని చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు తెలపడం విడ్డూరంగా ఉందన్నారు . 1.5 శాతం అయితే కట్ అయింది గాని వైద్యమైతే లేదని ఆరోపించారు.హాస్పిటల్లో చేరిన వారిని డబ్బులు కట్టితేనే వైద్యం చేస్తామని ఆసుపత్రి యాజమాన్యం లక్షలాది డబ్బు కట్టించుకొని వైద్యం చేస్తున్నట్లు వారు తెలిపారు . కొత్త డిజిటల్ హెల్త్ కార్డులు యింతవరకు రాక,పాత కార్డులు చెల్లక హాస్పిటల్ లో అడ్మిట్ అయిన ఉద్యోగులు, పెన్షనర్లు లబోదిబోమని ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం అందించకున్నా ఇదేదో ఘనకార్యమని టీజీజేఏసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు వీడియో పెట్టి ప్రభుత్వాన్ని, చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు ని గొప్పగా కీర్తించుకొ వటంహాస్యాస్పదమన్నారు. కొండ నాలుకకు మందువేస్తే వున్న నాలిక కూడా పోయినట్లు కొత్త డిజిటల్ కార్డ్స్ లేక వున్న పాత కార్డ్స్ చెల్లక ఉద్యోగులు, పెన్షనర్ల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక చంద మైందని వాపోయారు.హాస్పిటల్ యాజమాన్యం ఆరోగ్యశ్రీ వైద్యానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు బాకీ ప్రభుత్వం చెల్లించకాపోతే తాము ఎందుకు వైద్యం అందిస్తామనిప్రశ్నిస్తున్నట్లు వారు తెలిపారు . తమను సంప్రదించకుండ మా అంగీకారం లేకుండా ఈ హెచ్ ఎస్ వైద్యం చేయాలని చెప్పితే మేము వైద్యం ఎట్లా చేస్తామని అని పత్రికలలో రావడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆందోళన చెందుతునట్టు ఆయన తెలిపారు . ఇప్పటికైనా చీఫ్ సెక్రెటరీ,అధికారులు వైద్యం కోసం హాస్పిటల్స్ లలో అడ్మిట్ అయ్యారో మానవతా దృష్టితో వారు చెల్లించిన డబ్బు తిరిగి ఇప్పించే ఏర్పాట్లు చెయ్యాలని మనవి చేశారు. సమావేశంలో ఆయనతోపాటు టాప్రా నాయకులు కృష్ణమూర్తి, గర్దాస్ సత్యనారా యణ, రమణారెడ్డి, సత్యనారాయణ రావు తదితరులున్నారు.

# 21,వ వార్డు లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేస్తా . కౌన్సిలర్ సుచరిత భాస్కర్ రెడ్డి

**భువనగిరి,జూన్ 8**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ని 21,వ వార్డులో ఉన్న సమస్య లను పరిష్కారం చేయాలనీ కాలనీ,వాసులు కోరడం తో వెంటనే స్పందించిన వార్డు కౌన్సిలర్ సుచరిత భాస్కర్ రెడ్డి కమిషనర్ తో మరియు వైస్ చైర్మన్ తో కలిసి,గల్లీ గల్లీ తిరిగి వార్డులో,ఉన్న సమస్యలను 2 రోజుల్లో పరిష్కారం చేస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే కమిషనర్ మాట్లాడుతూ మాట్లాడుతూ, 21వ వార్డు లో ఉన్న సమస్యలను కౌన్సిలర్ తన దృష్టికి తేవడం జరిగిందని



అందర్ గ్రౌండ్ డ్రైనేజి, నిర్మాణం,మరియు మురికి కాలువల అభివృద్ధి, వార్డు లో ఉన్న నీటి సమస్యను ఖచ్చితంగా పరిష్కారం చేస్తానని తెలిపారు. ముందుగా,శానిటేషన్ పనులుచేయాలనీసిబ్బంది ని ఆదేశించారు.ఈ కార్య క్రమం లో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు జాఫర్ రజిత, మున్సిపాలిటీ సిబ్బంది శ్రీధర్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు అనుమతులను రద్దు చేయాలంటూ కలెక్టర్ కి ఫిర్యాదు

**గరిడేపల్లి,జూన్ 8,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రమైన గరిడేపల్లి లో కల్మలచెరువు రోడ్డులో ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న రైస్ మిల్లు అనుమతులను రద్దు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గరిడేపల్లి లోని నిర్వహిస్తున్న రైస్ మిల్ తో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మండల ఎమ్మార్పీఎస్, జై భీమ్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనావాస మధ్యలో ఉన్న రైస్ ఇండస్ట్రీ తో ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆరంజి జోన్లో ఉండాల్సిన రైస్ మిల్ జనాభా సమద్యలో ఉండకూడదని తెలిపారు. నియమ నిబంధనలు పాటించకుండా మిల్లు నిర్మాణం జరగడంతో రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 కు విగాథం కలుగుతుందన్నారు. ఈ మిల్లు నిర్మాణంతో అనేకసార్లు ట్రాఫిక్ నిలిచిపోయి రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయని, మిల్లు ఏర్పాటు చేయడం ద్వారా చదువుకునే విద్యార్థులకు కూడా తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జనాభాసంలో, దేవాలయానికి, పాఠశాలకు సమీపంలో ఉన్న ఈ మిల్లు అనుమతులను వెంటనే రద్దుచేసి, గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సమస్యపై విచారణ చేయించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ యూత్ సభ్యులు నకరికంటి రవి, పిట్ట వెంకటేష్, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజు, మచ్చ వేణు, గుర్రి వెంకన్న పాల్గొన్నారు.



# ఈ నెల 10న, సిపిఐ కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

## - సిపిఐ జిల్లా నాయకుడు బంటు వెంకటేశ్వర్లు

**దామరచర్ల, జూన్ 08,( ప్రజాజ్యోతి ):**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నాయని మోడీ ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను అధికంగా పెంచి పేదలను మరింత



పేదలుగా మారుస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సమితి సమావేశం డి.లింగా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి బంటు వెంకటేశ్వర్లుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద ఈనెల 10న, నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలు ఇప్పటికీ ఆరు సార్లు ధరలు పెంచడం తో సామాన్య ప్రజలకు గుదిబండగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధరలు పెరగకుండానే నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి ఇష్టం వచ్చినట్లుగా డీజిల్ పెట్రోల్ ధరలు పెరగటం వలన ప్రజలు వాడుకుని నిత్యావసర వస్తువుల సరుకులపై విపరీతంగా ప్రభావం పడిందన్నారు. దాంతో పాటు రైతులు ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయం సేద్యం చేస్తుంటే. రెండింతలుగా పెట్టుబడి పెరిగిందని వారన్నారు. రైతు కొనే అడుగు పిండి బస్తాకు ఒక బస్తాకు 300 నుంచి 400 రూపాయలు నుంచి పెంచడం వలన దాంతోపాటు యూరియా ఆన్లైన్లో యాప్ ద్వారా బుకింగ్ చేయాలంటే 60శాతం రైతులకు ఆ యాప్ గురించి అవగాహన లేకపోవడంతో రైతులు యూరియా గురించి అవస్థలు పడుతున్నారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదిక పైన ఆ యాప్ ని రద్దుచేసి రైతులకు అధికారుల ద్వారా నేరుగా యూరియా అందించాలని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 లేబర్ కోడలు రద్దుచేసి కేవలం నాలుగు కోడులను ముందుకు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు లాభం అయ్యే విధంగా చేసే ప్రయత్నాలు చేశారన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలన్నీటిని పూర్తిస్థాయిలో అమలు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ పార్టీ దామరచర్ల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, సహాయ కార్యదర్శి డి. శాంత,మండల సమితి సభ్యులు జమ్ముల కోటయ్య, భాగం శేషయ్య, జి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# కమిటీల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదు



రాజపేట,జూన్ 8(ప్రజా జ్యోతి )మాట్లాడుతూ ప్రభుత్వం నిన్న ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 679 జి ఓ తో ఏర్పాటైన కే కే కమిటీ కొలమానం ,కాలమానం లేని విధంగా కాలయాపన కమిటీలా మారకూడదని కొద్ది మందికే ఏవో కొన్ని తాయిలాలు ఇచ్చి చేతులు దులుపు కుందామని ప్రయత్నం చేస్తున్నదని ఒకవేళ అదే విధంగా చేస్తే అందుకు ఉద్యమ కారులు ససేమిరా ఒప్పుకోరు అని ఉద్యమకారుల డిమాండ్లు 100 రోజుల్లో పరిష్కరించకపోయినట్లయితే మా రూట్ మ్యాప్ మాకు ఉన్నదని మరో పోరాటానికి ఉద్యమకారులను సన్నద్ధం అవుతున్నామని హెచ్చరించారు. ఉద్యమకారుల కమిటీలో ఉద్యమసంఘాలకు అవకాశం ఇవ్వాలని,మహిళా,విద్యార్థి నాయకులకు అవకాశం కల్పించాలన్నారు.

# సర్కారు బడిలోనే సదివిద్దాం

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య**

**పులిగిల్ల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి**

**వలిగొండ జూన్ 08 (ప్రజాజ్యోతి న్యూస్)**

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పులిగిల్ల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సూచించారు. వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సౌకర్యాలు తదితర అంశాలను వివరించారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి అధిక ఫీజులతో ఆర్థిక భారం మోసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠ శాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల అనుష ఉపసర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్ కార్యదర్శి జోగు సైదులు వార్డు నెంబర్లు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కి దరఖాస్తులు 77

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్ జూన్ 08(ప్రజాజ్యోతి):ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా,నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 4, డీపీఓ 3, మున్సిపాలిటీ 3 మిగిలిన 24 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 77 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,డిఆర్డిఓ పి డి సన్యాసయ,డిఎంహెచ్ఓ వెంకటరమణ,పిడి హౌసింగ్ సిద్ధార్థ,సిపిఓ కిషన్ నాయక్,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,డిఇఓ అశోక్ , స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేత్ బచావో అభియాన్ పై రైతులకు అవగాహన సదస్సు

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై కేవికే శాస్త్రవేత్తల వివరణ

**మిర్యాలగూడ,జూన్ 08,( ప్రజాజ్యోతి ):**

కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని కొత్తపేట గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ పై సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కే. చంద్రశేఖర్ సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన, భూసార పరీక్షలపై అవగాహన, ప్రకృతి వ్యవసాయం,



సేంద్రియ వ్యవసాయం, వరిలో ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం పాటించడం వల్ల కలిగే లాభాలను, నేల లక్షణాలను పెంపొందించేందుకు చేయవలసిన పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వ్యవసాయ అధికారి ఎం.ఋషింద్రమణి , వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారి పార్వతి పాల్గొన్నారు. అనంతరం మట్టి నమూనాల సేకరణను ఏ విధంగా తీయాలో రైతులకు విశదీకరించారు.




# ఎమ్మెల్యేపై ఆరోపణలు నిరూపించాలి:

**ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దు**

**మాజీ ఎమ్మెల్యే తన హయాంలోని వ్యవహారాలపై సమాధానం చెప్పాలి**

**పద్మావతి రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కొనసాగుతోంది**

**చైర్పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు, కాంగ్రెస్ నాయకులు**





**కోదాడ టౌన్,జూన్ 08 (ప్రజా జ్యోతి):**

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అవినీతి ఆరోపణలను ఆధారాలతో సహా నిరూపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కుసుమ, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.ఇతరులపై విమర్శలు చేసే ముందు తన హయాంలో జరిగిన వ్యవహారాలపై సమాధానం చెప్పాలని సూచించారు. మట్టికి టోకెన్లు పెట్టి అమ్ముకున్న చరిత్ర ప్రజలకు తెలుసని, ప్రతి పనిలో పర్సంటేజీలు తీసుకుంటూ పరిపాలన సాగించారనే ఆరోపణలు అప్పట్లోనే వచ్చాయని విమర్శించారు.నియోజకవర్గ ప్రజలు గత పాలనపై విసుగు చెంది మార్పును కోరుకున్నందుకే ఓటుతో తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజల్లో గుర్తింపు కోసం అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, వాటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కౌన్సిలర్లు పాశం శ్రీనివాస్, పగిడిపల్లి ఏసు పాదం, తోట జ్యోతి శ్రీనివాస్, వంగూరి గోపి, ఎండి ఖజా ఇజాజుద్దీన్, తుమ్మల నాగేంద్రమ్మ, షేక్ షఫీ, చలపాటి శివకృష్ణ, గంధం బాలేంద్ర పాండు, జిల్లేపల్లి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిపై గ్రామసభలో విస్తృత చర్చ

**గరిడేపల్లి,జూన్ 08(ప్రజా జ్యోతి):**

మండలంలోని రాయినిగూడెం గ్రామంలో సోమవారం సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి,పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా,రోడ్లు, డ్రైనేజీలు,గృహాలు,పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించారు. గ్రామస్తులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురాగా,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని సూర్యాపేట జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజిగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్రవంతి,ఏఈఓ,జీపీఓ గోపయ్య,గ్రామ కార్యదర్శి సునీత, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి..

### బి ఎ ఐ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ..

### రాష్ట్రవ్యాప్తంగా 20వేల కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు..

### ప్రభుత్వ పెండింగ్ బిల్లులను పారదర్శకంగా విడుదల చేయాలి..

### ఆల్ ఇండియా బి ఏ ఐ అధ్యక్షులు ఎస్.ఎస్ రెడ్డి.

నల్గొండ టౌన్ జూన్ 8, (ప్రజా జ్యోతి ): ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం, చెల్లింపులపై అనిశ్చితి కారణంగా కాంట్రాక్టర్లు వారి కుటుంబాలు సంక్షోభంలో చిక్కుకున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫాస్ట్ ప్రెసిడెంట్ ఎస్ ఎస్ రెడ్డి, ఆల్ ఇండియా ఫాస్ట్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డి.వి.ఎన్ రెడ్డి, రాష్ట్ర వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాసరావు,రాష్ట్ర ట్రెజరర్ జి. సంతోష్ రెడ్డి నలగొండ సెంటర్ వి.శ్రీనివాస్ రెడ్డి, ఎస్ కృష్ణారావు మరియు జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో మూడేళ్ల నుంచి వివిధ శాఖల పరిధుల్లోని చేపట్టి, పూర్తయిన పనులకు సంబంధించి దాదాపు రూ.20వేల, కోట్లకు పైగా బిల్లులు పెండింగ్లో ఉన్నాయని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా బీఏఐ,మాజీ అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు డీవీఎన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ రోడ్ లోని డి.ఎస్.పి ఆఫీస్ ఎదురుగా ఉన్న వెంకట రమణ గ్రాండ్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడారు. ఈ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం మూడేళ్లుగా బిల్లులు చెల్లించడంలో జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సచివాలయంలోని మీడియా సెంటర్ దగ్గర పలువురు కాంట్రాక్టర్లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రము లోని డ్రైనేజ్ పనుల నుండి డ్యామ్ నిర్మాణం వరకు వివిధ శాఖలలోని పని చేసిన కాంట్రాక్టర్లు బాధలు చెప్పు లేక అప్పులు చేసి మరీ పనులు చేశారని, వారికీ చెల్లింపులు ఆగిపోవడంతో అప్పులు ఇచ్చిన వాళ్లు ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. చాలా కంపెనీలు ఇప్పటి వారికే మూత పడే పరిస్థితి ఉందని, కొంతమంది కాంట్రాక్టర్లు బాధలు చెప్పు కొలేక ఒత్తిడితో






గుండెపోటుకు గురయ్యారని, మరి కొందరు ఆత్మహత్య కూడా చేసుకున్నారని వివరించారు. పనులు చేసిన ప్రకారంగా పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 18న రాష్ట్రంలోని కాంట్రాక్టర్లంతా కలిసి హైదరాబాద్లో 'మహాసభ' నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఈ మహాసభలో కాంట్రాక్టర్లు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తదుపరి కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ప్రతీ నెల చెల్లింపులు చేసినట్లుగా.. ఇప్పుడు కూడా శాఖల వారీగా బిల్లులు చెల్లించాలని కోరారు.

# కొడుకు హత్య.. తండ్రి ఆత్మహత్య ?





నల్లగొండ క్రైం జూన్ 8,(ప్రజా జ్యోతి): కొడుకును హత్య చేసి, తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ అనుమానాస్పద దారుణ ఘటన నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. నల్లగొండ మండలం అప్పాజిపేట గ్రామానికి చెందిన పబ్బతి రెడ్డి లింగారెడ్డి (44) విద్యుత్ శాఖలో పనిచేస్తూ, దేవరకొండ రోడ్డులో కనకదుర్గ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇతడి భార్య హైదరాబాద్ లో ఉన్న తనకు కుమారుడిని చూడటానికి ఉదయం వెళ్లింది. భార్య తిరిగి వచ్చి చూసే సరికి ప్రణీత్ రెడ్డి రక్తం మడుగులో, లింగారెడ్డి పురుగుల మందు తాగి చనిపోయి ఉన్నారు. స్థానికుల సహాయంతో వెంటనే పోలీసులకు సమచారం అందించగా, సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఘటనా స్థలికి వెళ్లి వివరాలు సేకరించారు. కుమారుడిని సుత్తితో కొట్టి హతమార్చి, తాను విషం తాగాడు. ఈ దారుణానికి ఎందుకు పాల్పడ్డాడనేది ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు



# ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్

నల్గొండ జూన్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదుల పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం ఆయన పిర్యాదుదారులతో మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులకు వాటిని ఎండార్స్ చేసి సమస్యల పరిష్కారానికి వారితో మాట్లాడారు. కాగా ప్రజల సమస్యల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. జడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు



స్వీకరించారు.



# ప్రజల మనిషి 'డి.వి'కి బ్రహ్మారథం!

?పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లుకు కరక్కాయలగూడెంలో పౌర సన్మానం

?పూల వర్షం కురిపిస్తూ, జైహో డి.వి అంటూ ఘన స్వాగతం పలికిన అశేష జనవాహిని

?ఆయనకు దక్కిన పదవి పెరిక సమాజానికే దక్కిన గౌరవం: కాంగ్రెస్ నాయకుల హర్షం

?ఎప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తా: చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు భావోద్వేగం

**కోదాడ రూరల్, జూన్ 08 ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రముఖ ప్రజా నాయకుడు దొంగరి వెంకటేశ్వర్లు కి సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకతి ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమం అంగరంగ వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన దొంగరి వెంకటేశ్వర్లు కి కరక్కాయలగూడెం గ్రామ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. సభా ప్రాంగణం నుండి వేదిక వరకు ఆయనపై పూల వర్షం కురిపిస్తూ, హర్షధ్వానాలు, నినాదాల మధ్య సగౌరవంగా తీసుకువెళ్లారు. డి. వి పై ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనంగా మహిళలు, యువకులు, అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలిరావడంతో గ్రామం జనసందోహంగా మారింది.?కార్యక్రమ ప్రారంభంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ చిత్రపటానికి దొంగరి వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ, డి.వి ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నిజమైన ప్రజా నాయకుడని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం కేవలం ఒక వ్యక్తికి దక్కిన గౌరవం కాదని, మొత్తం పెరిక సామాజిక వర్గానికి దక్కిన గొప్ప గౌరవమని వక్తలు స్పష్టం చేశారు. సామాజిక ఐక్యత, యువత అభ్యున్నతి, సమాజ వికాసం కోసం ఆయన మరింత సమర్థవంతంగా పనిచేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.?ఈ సన్మాన కార్యక్రమంలో సన్మాన గ్రహీత, కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులు, తన ఎదుగుదలకు ప్రతినిత్యం సహకారం చేసిన



నాయకుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి  అభిమానమే తన బలమని భావోద్వేగానికి లోనయ్యారు. తనపై నమ్మకంతో ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను సద్వినియోగం చేసుకుంటూ సమాజ అభ్యున్నతికి శక్తివంచన  లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పదవులు వచ్చినా, పోయినా తాను ఎప్పటికీ ప్రజల మనిషినేనని, అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఇంతటి ఘన సన్మానం చేసిన గ్రామ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు.?ఈ అంగరంగ వైభవ కార్యక్రమానికి నియోజకవర్గ, మండల స్థాయి ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హాజరైన వారిలో గ్రామ సర్పంచ్ మత్స వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ చింతకుంట్ల సైదయ్య, మాజీ ఎంపీపీ గొట్టిముక్కుల నిర్మల, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కస్తాల కోటమ్మ రామయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని



మాధవరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు కీత అప్పారావు, అంకతి భిక్షమయ్య, అలాగే సింగిల్ విండో డైరెక్టర్లు పిల్లుట్ల వీరయ్య, అంకటి శ్యామ్, అంకటి లక్ష్మీనారాయణతో పాటు చింతకుంట్ల వీరబాబు, అంకతి వెలాద్రి, దొంగరి మధు ఎస్ఐ, ఎర్ర భిక్షమయ్య, ఎర్ర వెంకటేశ్వర్లు, అంకతి అప్పయ్య హాజరై దొంగరి వెంకటేశ్వర్లు కి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జాతీయ విద్యార్థి సంఘం ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు వేలాది మంది అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ఎదిగిన నాయకుడికి.ప్రజల ప్రేమతో జరిగిన ఈ ఘన సన్మానం నియోజకవర్గ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని స్థానికులు కొనియాడారు.




## మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్...





**నూతనకల్.. జూన్ 08 (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి నియోజకవర్గశీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నూతనకల్ మండలంలోని పలు గ్రామాలలోని సోమవారం పరామర్శించారు లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ మదాసు వెంకన్న గత కొన్ని రోజులుగా స్వల్ప అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు కొత్త తండా గ్రామ మాజీ సర్పంచ్ వీరమ్మ హనుమంతు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు పెదనేమిల గ్రామ మాజీ సర్పంచ్ భాషనపల్లి రాణి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో నూతనకల్ మద్దిరాల మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఎస్కే రజాక్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ సర్పంచులు చురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి మహేశ్వరం మల్లికార్జున్ గాడుదుల లింగరాజు యాదవ్ కోటేష్ నాయకులు చూడి లింగారెడ్డి రేసు వెంకటేశ్వర్లు ఆయా గ్రామాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వేలేరుపాడులో అగ్నిప్రమాదం

ఏలూరు,  వేలేరుపాడులో మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వేలేరుపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోగా, రెండు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరిళ్లలో ఒక్కసారిగా మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. మంటలు భారీగా ఎగసిడపటంతో ఇళ్లలో ఉన్న ఇద్దరు మహిళలు బయటకు రాలేక మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. మృతుల వివరాలు, అగ్నిప్రమాదానికి కారణాలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# రేపు భువనగిరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**భువనగిరి, జూన్ 8(ప్రజా జ్యోతి న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం తొలిసారిగా ఆ హోదాలో భువనగిరిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి ఆధ్వర్యంలో ఘన స్వాగతానికి ఏర్పాట్లు చేశారు. జిల్లా అధికార యంత్రాంగం కూడా పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.పర్యటనలో భాగంగా టీజీ ఎస్పీడీసీఎల్ యాదాద్రి భువనగిరి జిల్లా సర్కిల్ పరిధిలోని భువనగిరి పట్టణంలో ఓంకార్ థియేటర్ సమీపంలో రూ.5.83 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సర్కిల్ కార్యాలయ భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. అలాగే భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో రూ.2.67 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను రిమోట్ విధానంలో ప్రారంభించనున్నారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా సుమారు 1,279 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందనుంది.

ఇక భువనగిరి మండలం హనుమపురం గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదురుగా రూ.2.03 కోట్లతో నిర్మించనున్న స్టోర్ కాంప్లెక్స్‌కు, వలిగొండ మండలం నర్సాపూర్ గ్రామంలో రూ.3.52 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.14.05 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

ఈ కార్యక్రమాల అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని టీజీ ఎస్పీడీసీఎల్ యాదాద్రి భువనగిరి సర్కిల్ ఎస్ఈ సురేష్ తెలిపారు.

ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో సోమవారం భువనగిరిలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేష్‌తో మాట్లాడి కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, పీసీసీ డెలిగేట్ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### ఇంజనీరింగ్ సిబ్బందికి అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశం

భువనగిరి, జూన్ 8 (ప్రజాజ్యోతి న్యూస్): జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు.





సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న పనుల పురోగతిపై ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, చెక్‌డ్యాంలు, పల్లె ప్రకృతి వనాలు, నీటి సంరక్షణ పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.పనుల అమలులో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు కొలతలు, బిల్లుల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వాటి పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ అధికారి పి. దాశయ్య, గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## వశిష్ట గోదావరిలో పడి యువకుడు మృతి

**భీమవరం,**

పశ్చిమగోదావరి జిల్లా వశిష్ట గోదావరి నదిలో స్నానానికి దిగి ఓ యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషాద సంఘటన ఆచంట మండలంలో చోటు చేసుకుంది. పిప్పర గ్రామానికి చెందిన జక్కంశెట్టి భానుప్రసాద్ (18) అనే యువకుడు వల్లూరు పంచాయతీ గెద్దాడవారిపాలెం లోని తన అమ్మమ్మ ఇంట్లో ఉంటూ ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటున్నాడు. శుక్రవారం తన స్నేహితులతో కలిసి కరుగోరుమిల్లి పురస్కార రేవు వద్ద సరదాగా గోదావరిలో స్నానానికి దిగిన భానుప్రసాద్, అకస్మాత్తుగా కాలుజారి నీటిలో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ్ ÷ర్ సిబ్బంది గజఈతగాళ్లతో గాలించగా శుక్రవారం రాత్రికి భానుప్రసాద్ మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి గతంలోనే మరణించగా, తల్లి ఉపాధి కోసం విదేశాల్లో ఉంటోంది. కంటికి రెప్పలా చూసుకుంటున్న మనవడు కళ్లముందే అనంతలోకాలకు వెళ్లిపోవడంతో అమ్మమ్మ, తాతయ్యలతో పాటు బంధువులు, స్నేహితుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఆచంట ఎస్సై కే. వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పోలీసులకు లొంగిపోయిన సిఐ చినమల్లయ్య

**పల్నాడు,**

అత్యాచారం కేసులో గత కొన్ని వారాలుగా పరారీలో ఉన్న సీఐ చినమల్లయ్య ఎట్టకేలకు శనివారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో వినుకొండ పోలీస్ స్టేషన్‌కు వచ్చి అధికారుల ముందు లొంగిపోయారు. తనపై సీఐ చినమల్లయ్య అత్యాచారం చేశాడంటూ.. ఏప్రిల్ 29న ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదైంది. నాటి నుంచి అరెస్ట్ భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిన చినమల్లయ్య, పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటూనే ముందస్తు బెయిల్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే, ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను అటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతో పాటు, ఇటు దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు కూడా కొట్టివేయడంతో ఆయనకు చట్టపరంగా ఎలాంటి ఊరట లభించలేదు. అన్ని కోర్టుల్లోనూ పిటిషన్లు తిరస్కరణకు గురికావడంతో అరెస్ట్ తప్పదని భావించిన చినమల్లయ్య, చివరికి వినుకొండ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ప్రస్తుతం ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ జరుపుతున్నారు.

## రాజ్యసభకు లింగమనేని నామినేషన్

### కూటమి ఎమ్మెల్యేలు మద్దతుగా హాజరు

### స్వగ్రామంలో రమేశ్‌కు మద్దతుగా సంబరాలు

**అమరావతి,**

రాజ్యసభ అభ్యర్థిగా జనసేన తరపున లింగమనేని రమేష్ అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేశారు. రమేష్ నామినేషన్ పై ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు తెదేపా ఎమ్మెల్యేలు, ఒక భాజపా ఎమ్మెల్యే సంతకాలు చేశారు. రమేష్ వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్ నాయకర్, వంశీకృష్ణ శ్రీనివాస్, దేవ వరప్రసాద్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, కాగిత కృష్ణ ప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, ఎన్ ఈశ్వర రావు (బీజేపీ) వెళ్లారు. జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ నామినేషన్ దాఖలు చేశారు. రమేశ్ నామినేషన్‌ను 10 మంది కూటమి ఎమ్మెల్యేలు ప్రతిపాదించారు. రమేష్ నామినేషన్‌పై ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు. లింగమనేని వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు వెళ్లారు. జనసేన అభ్యర్థిగా రాజ్యసభకు నామినేషన్ వేసినట్లు రమేశ్ తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరిచిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లింగమనేని రమేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.